క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కడ్తాల్: కడ్తాల్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నరేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపడుతున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో..

ఇబ్రహీంపట్నం: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇబ్రహీంపట్నం టౌన్, ఖానాపూర్, కర్ణంగూడ, చర్లపటేల్‌గూడ పరిధిలోని గృహ, పరిశ్రమ, పౌల్ట్రీఫామ్స్‌కు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు.

నేడు 'మోడల్' ప్రవేశ పరీక్షలు

మంచాల: తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్లలో ఆదివారం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కల్యాణ్ చక్రవర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 6వ తర గతిలో చేరే విద్యార్థులకు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్ష ఉంటుందన్నారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చేరే విద్యార్థులకు మధ్య హ్నం 1.30 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రవేశ పరీక్షలుంటాయన్నారు. Teanfanamr.cff.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ఎంపీపీ కొప్పు సుకన్య



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ఎంపీపీ సుకన్య, సీడీపీఓ శాంతిశ్రీ

యాచారం: చిన్నారుల ఆరోగ్యంపై తల్లితండ్రుల శ్రద్ధ అవసరమని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పూర్వబాల్యదశ, సంరక్షణ మరియు విద్య డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన నాటి నుంచే చిన్నారుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బలవర్ధక ఆహారం అందించి, క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చైతన్యం కల్పించాలని చెప్పారు. క్రీడల్లో ప్రతిభ చూపిన అంగన్‌వాడీ చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ, తాడిపర్తి ఎంపీటీసీ సభ్యుడు ముప్పిడి బావయ్య, అంగన్‌వాడీ సిబ్బంది తులసి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఆమనగల్లు: మాడ్గుల మండలం అందుగుల వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. మాడ్గుల సీఐ కృష్ణమోహన్ తెలిపిన ప్రకారం.. అందుగుల వాగు నుంచి ఇసుకను అక్రమంగా సమాచారం అందింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి దాడులు చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. ఈ మేరకు ట్రాక్టర్లను సీజ్ చేసి యజమానులు కొప్పుల చంద్రయ్య, నేనావత్ లాలుపై కేసు నమోదు చేశామని తెలిపారు.

తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు

మండల వ్యవసాయాధికారి అరుణకుమారి



వరి పంటను పరిశీలిస్తున్న అరుణకుమారి

ఆమనగల్లు: వరిలో వచ్చే తెగులు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి అరుణకుమారి సూచించారు. శనివారం ఆమె మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న ఇతర పంటలను పరిశీలించారు. అలాగే భాస్వరం కరిగించు జీవన ఎరువు వాడిన వరిపంటను ఆమె పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. వరిలో వచ్చే అగ్గితెగులు, ఆకు ఎండు తెగులు, ఆకు మచ్చ తెగులు నివారణకు ట్రై సైకలాజోల్ 0.6 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరినాటిన 25 రోజుల లోపు పటేరా గుళికలను వాడినట్లయితే కాండం తొలచు పురుగును నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీశైలం, నారయ్య, రాములు, శ్రీశైలం, జంగమ్మ, అంజమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మాతృమూర్తులను పూజించుకుందాం

గర్భిణులకు సామూహిక సీమంతం

- 200 మందికి సారెలు

తలకొండపల్లి: సృష్టి నిత్య చైతన్యానికి, సజీవ పుట్టుకకు ఆధారమైన తల్లులను గౌరవించుకుందామని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ అన్నారు. నవజాత శిశువులకు జన్మనిచ్చే మాతృమూర్తులను పూజించుకుందామన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఉప్పల చారిటబుల్ ట్రస్టు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, గంధంతో అలంకరించి 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన సంస్కృతి, వారసత్వాలను సజీవంగా ఉంచి గౌరవించే పండుగ సీమంతమన్నారు. మహిళలు ఎక్కడ పూజింపబడుతారో అక్కడ దేవతలు ఉంటారని చెప్పారు. ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేసి తల్లుల విశిష్టతను తెలియజేశామన్నారు. అమ్మ పాదపూజ, బాలికలకు ఉన్నత విద్య, నిరుపేద మహిళా కుటుంబాలకు ఇళ్లను సమకూర్చామన్నారు. ఎంపీపీ తిర్మణీ నిర్మలాశ్రీశైలంగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు లలిత, జ్యోతయ్య, రమేశ్‌యాదవ్, కిష్టమ్మ, లక్ష్మణ్‌నాయక్, గోపాల్ నాయక్, ఉప సర్పంచ్‌లు అజీజ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు శేఖర్, యాదయ్య, దేవులానాయక్, శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీ సభ్యులు జోగు రమేశ్, అంబాజీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

- లక్ష్మీనర్సింహ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటపూర్‌లో శనివారం లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. బుసిరెడ్డి శిల్పారఘుమారెడ్డి, మొగిలిశెట్టి సరితాజగన్ దంపతులు కల్యాణం జరిపించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

హాజరైన నేతలు

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బీఆర్‌ఎస్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ అధ్యక్షుడు మండల డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వీరిని ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవ, బండ్లు తిప్పుటకార్యక్రమాలును నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేఖర్‌గౌడ్, సర్పంచ్ రమేశ్ యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు సునీత, సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అంజన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు అంబాజీ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసమూర్తి, లక్ష్మారెడ్డి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ అనిల్, అజీం, లక్ష్మీనారాయణ, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఆచారి తదితరులు

ఆందోళనల మధ్య బడ్జెట్ ఆమోదం

రసాభాసగా కౌన్సిల్ సమావేశం

హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం మరోసారి రసాభాసగా ముగిసింది. బడ్జెట్ వివరాలు మినిట్స్‌లో పొందుపరచకుండా.. చర్చ జరపకుండా బడ్జెట్ ఎలా రూపొందిస్తారని మెజారిటీ సభ్యులు చైర్‌పర్సన్, కమిషనర్‌తో వాదనకు దిగారు. ఆందోళన తీవ్రం కావడంతో బడ్జెట్ ఆమోదించినట్లు ప్రకటించి చైర్‌పర్సన్, కమిషనర్ సమావేశం నుంచి వెళ్లిపోయారు. వివరాల ప్రకారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అధ్యక్షతన శనివారం తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. వారం క్రితం జరిగిన సమావేశంలో బడ్జెట్‌లో పెట్టాల్సిన అంశాలపై ఎలాంటి చర్చ జరగలేదని ప్రతీ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరిగిన తర్వాత కౌన్సిల్ ఆమోదం ఉంటుందని.. మినిట్స్‌లో ఏఏ అంశాలను పొందుపరిచారో చెప్పాలని సభ్యులు ప్రశ్నించారు. మినిట్స్‌బుక్‌లో ఎలాంటి అంశాలను చేర్చకపోవడంతో మెజారిటీ సభ్యులు కమిషనర్‌ను ప్రశ్నించారు. దీనిపై చైర్‌పర్సన్ అనుకూల వ్యతిరేక వర్గాల మధ్య వాదనలు జరుగుతుండగా బడ్జెట్‌ను ఆమోదించినట్లు ప్రకటించిన చైర్‌పర్సన్ ఆమెకు మద్దతిచ్చిన కౌన్సిలర్‌లు, కమిషనర్ సమావేశం నుంచి వెళ్లిపోయారు.

'నిబంధనలకు విరుద్ధం'

సమావేశం హాలు ఎదుట పలువురు కౌన్సిలర్లు బైఠాయించి ఆందోళన చేపట్టారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కమిషనర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మినిట్స్‌లో ఏమీ రాయకుండానే సభ్యులతో చర్చించకుండానే బడ్జెట్ ఆమోదం పొందినట్లు ప్రకటించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. తమ ఇష్టానుసారంగా రాసుకునేందుకు వీలుగా మినిట్స్‌బుక్‌లో ఎలాంటి అంశాలను చేర్చలేదని విమర్శించారు. ప్రజల సమస్యలను పట్టించకోకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కమిషనర్‌లు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.

బడ్జెట్ ఆమోదం

ఈ సమావేశంలో సిబ్బంది జీతబత్యాలకు రూ.4.70కోట్లు, అభివృద్ధి పనులకు 10.06 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు చైర్‌పర్సన్ స్వప్న, కమిషనర్ సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. ఎజెండాలోని మొత్తం 35అంశాలకు గాను 33అంశాలను ఆమోదించినట్లు తెలిపారు. 191 అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నట్లు వివరించారు.



చైర్‌పర్సన్, కమిషనర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న కౌన్సిలర్లు

రోడ్ల నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగు

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: సీసీ, బీటీ రోడ్ల నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం ఆయన మండల పరిధిలోని సలాపూర్‌గ్రామంలో రూ.10లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం రూ.15లక్షలతో నిర్మించిన రోడ్ల పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో నియోజకవర్గ పరిధిలో 22 బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.36.93కోట్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. నూతన పంచాయతీల్లో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి పట్ల వివక్ష చూపుతోందని ఆరోపించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దశరథనాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్ విజయలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు ప్రియరమేశ్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ సంతోష, ఎంపీటీసీ సభ్యులు లచ్చిరాంనాయక్, మంజుల, గోపాల్, నాయకులు శ్రీశైలం, శంకర్, పాండునాయక్, రమేశ్, పంతునాయక్, ప్రకాశ్, వాహిద్, జగన్, శ్రీను, టాక్యా, చందు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

నివాళి

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌కు చెందిన సింగిల్‌విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్ తల్లి కూన అచ్చమ్మ (80) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వెల్జాల్‌కు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పుష్ప గుచ్ఛాలుంచి నివాళి అర్పించారు. అనంతరం చంద్రధనకు చెందిన నిఖిల్‌కు ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్, నాయకులు వెంకటయ్య, లింగంగౌడ్, శేఖర్, శ్రీశైలం, మల్లేశ్, మోహన్‌లాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజుకు 'దళితరత్న'

మొయినాబాద్: మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన బేగరి రాజు దళితరత్న అవార్డును అందుకున్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజు కొన్ని సంవత్సరాలుగా బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మాజ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల కోసం పనిచేస్తూ ప్రతి ఏటా మహనీయుల ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నాడు. ఆయన సేవలకు శుక్రవారం నగరంలోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం తరఫున మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ జంగా శ్రీనివాస్ దళితరత్న అవార్డును ప్రదానం చేశారు. శాలువ కప్పి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఉన్నారు.

రైతు కుటుంబాలకు ఆర్థికసాయం

ఇబ్రహీంపట్నం: ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యత్వం ఉండి ఇటీవల మృతి చెందిన రైతు కుటుంబాలకు ఆ సొసైటీ నుంచి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సాయాన్ని చైర్మన్ టేకుల సుదర్శన్‌రెడ్డి శనివారం మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. సీతారాంపేటకు చెందిన టేకుల జగన్‌రెడ్డి, కర్ణంగూడకు చెందిన పండాల యాదయ్య, శేరిగూడకు చెందిన అక్కల నారాయణరెడ్డి కుటుంబసభ్యులకు రూ.15వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు క్యామ శంకరయ్య, సీఈఓ గణేశ్, సభ్యులు పాండురంగారెడ్డి, అశోక్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: ఆర్థికసాయం అందజేస్తున్న సొసైటీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి

ఆలయాల నిర్మాణాలకు చేయూత

తలకొండపల్లి: శిథిలావస్థలో ఉన్న ఆలయాల మరమ్మతులు, నూతన ఆలయ నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు సహకరిస్తుందని ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని చంద్రధనలో చెన్నకేశవ ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఉపసర్పంచ్ సుధాకర్ ఆయన్ను కోరారు. ఈ మేరకు శనివారం ఆలయ నిర్మాణానికి కావాల్సిన ఇసుక, స్టీల్, ఇటుక, సిమెంట్, తదితర మెటీరియల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉప సర్పంచ్ సుధాకర్, రాజేందర్‌రెడ్డి, విఠల్‌జీ, జంగయ్య, నర్సింహ, శ్రీను, చెన్నయ్య, కృష్ణయ్య, శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన బాధితురాలి కుటుంబ సభ్యులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఆర్థికసాయం అందజేశారు. చల్లంపల్లి గ్రామానికి చెందిన జంగమ్మ రెండు రోజుల క్రితం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్‌గుప్తా వారి కుటుంబ సభ్యులకు రూ.3వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈ మేరకు శనివారం ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మహేశ్, నాయకులు నరేశ్, శ్రీరాములు, మల్లేశ్, గణేశ్, రామ్, శివ తదితరులున్నారు.

ఈసీ శేఖర్‌గౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ



శేఖర్‌గౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఈసీ శేఖర్‌గౌడ్(మామ) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వినోభానగర్‌లోని స్ఫూర్తి జ్యోతి అంధుల ఆశ్రమంలో, మాతా పితరుల సేవ సదనంలో శేఖర్‌గౌడ్ పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆదిభట్ల లోని ఆయన ఫాంహౌజ్‌లో జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి, పండా ల శంకర్‌గౌడ్, కొంద్రు ప్రవీణ్‌కుమార్, తాళ్లపల్లి కృష్ణ, తమ్మళ్ళ కృష్ణ, ముత్యాల శ్రీహరి, సాప్పరి రవి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

పథకాల అమలు ఘనత మాదే



కొత్తూరు: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. నందిగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలను పెంచి పేదల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ ప్రియాంక, సర్పంచులు అశోక్, కుమార్, స్వామి, రమేష్‌గౌడ్, నర్సింహులు, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షురాలు లత, ఎంపీటీసీలు దేపల్లికుమార్, చంద్రపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ముత్యాల నర్సింహ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

కొత్తూరు: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. రెవెన్యూ కార్యాలయంలో శనివారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు రంజాన్ తోఫాను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎమ్మె శ్రీలత, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్ ఎంపీపీ శోభ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

షాద్‌నగర్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ అన్ని మతాలను సమానంగా చూస్తున్నారని చెప్పారు.

లారీ, వ్యాన్ ఢీ..

పలువురికి గాయాలు



గాయపడిన క్షతగాత్రులు

కడ్తాల్: శ్రీశైలం–హైదరాబాద్ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం లారీ, వ్యాన్ ఢీ కొన్నాయి. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం చింతుల్ల గ్రామానికి చెందిన ఓ కుటుంబం శ్రీశైలం దర్శనానికి వ్యాన్‌లో బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం మండల కేంద్రం సమీపంలోని తలకొండపల్లి కూడలి వద్దకు రాగానే పలుగు లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ టర్న్ తీసుకుంటుంది. ఈ సమయంలో లారీ, వ్యాన్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న నర్సింహ, మల్లమ్మ, మాధవి, గణేశ్‌తో పాటు, మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం

ఆమనగల్లు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం ఎస్‌ఐ సుందరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తిని తీరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శ్రీనివాస్, సభ్యులు డా.పుల్లయ్య, శ్రీనివాస్, కృష్ణారెడ్డి, నారాయణసాగర్, తిరుపతయ్య, ప్రభాకర్, సంజీవ్‌కుమార్, లింగం, బ్రహ్మం, రాము, శ్రీధర్, రామాచారి, శ్రీశైలం, శంకర్, అల్లాజీ, నందు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సుందరయ్య